



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

ఆంధ్రప్రదేశ్



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231

RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్ జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.

సంప్రదించుటకు : 7702866885, 9059324231



సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శనివారం 28, మార్చి 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-


# రూ.3.22వేల 359కోట్లు



- రెవెన్యూ వ్యయం రూ. 2,51,162కోట్లు.
- రెవెన్యూ లోటు రూ. 33,185 కోట్లు.
- ద్రవ్య లోటు రూ. 79,926 కోట్లు.
- మూల ధన వ్యయం రూ.40,635 కోట్లు
- అమరావతి నిర్మాణానికి 6వేల కోట్లు,
- వ్యవసాయానికి 48వేల కోట్లు, పాఠశాల
- విద్యాశాఖకు రూ.31,806కోట్లు కేటాయించారు.
- శాఖల వారిగా వివరాలు..
- బీసీ సంక్షేమం కోసం 23,260 కోట్లు కేటాయింపు వైద్యరోగ్య శాఖకు 19265 కోట్లు కేటాయింపు
- పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధికి 18848 కోట్లు కేటాయింపు
- జలవనరుల శాఖకు 18 ఇరవై కోట్లు నిర్ణయం
- పురపాలక శాఖకు 13862 కోట్లు కేటాయింపు ఇంధన శాఖకు రూ 13,600
- కోట్లు కేటాయిస్తూ ఇచ్చిన ఆర్థిక మంత్రి
- వ్యవసాయ శాఖకు 11636 కోట్లు
- సాంఘిక సంక్షేమానికి 10,909 కోట్లు కేటాయింపు
- ఆర్థికంగా వెనుకబడిన
- సంక్షేమానికి 10,619 కోట్లు కేటాయింపు
- రవాణా శాఖకు 8785 కోట్లు కేటాయింపు

అక్షర విజేత,వెలగపూడి

ఏపీ బడ్జెట్ ను రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల అంసెబ్లీలో ప్రవేశపెట్టారు. 3లక్షల 22వేల 359 కోట్లతో 2025-26 వార్షిక బడ్జెట్ ను రూపొందించారు. సూపర్ సిక్స్, మేనిఫెస్టో హామీలకు, అభివృద్ధి పనులకు ఎక్కువ కేటాయింపులు జరపాల్సి రావడంతో రూ.3 లక్షల కోట్లు దాటింది. అన్నదాత సుఖీభవ కోసం 6300 కోట్లు, ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించేందుకు 62 కొట్లు, ధరల స్థికరణ నిధి కోసం 300 కోట్లు, హంద్రీనీవా ఉత్తరాంధ్ర సృజన స్రవంతి గోదావరి డెల్టా కృష్ణ డెల్టా ప్రాజెక్టులకు 11,314 కోట్లు, పోలవరం ప్రాజెక్టుకు 6705 కోట్లు, జల్జీవన్ మిషన్ కోసం 2800 కోట్లు, అలాగే రాష్ట్రీయ కృషి వికాస్ యోజన కోసం 500 కోట్లు కేటాయించారు.

వివరాలు 2లో..





## పార్టీని నిర్లక్ష్యం చేస్తే అందరం మునుగుతాం

- ప్రజల్లోకి విస్తృతంగా బడ్జెట్‌ను తీసుకువేళ్ళాలి
- కొత్తగా వచ్చిన ఎమ్మెల్యేలు అవగాహన పెంచుకోవాలి
- ఎంపీలు, ఎమ్మెల్యేల మధ్య సమన్వయం ఉండాలని
- ఎపి సిఎం చంద్రబాబు.

వివరాలు 2లో..



## కూటమి బడ్జెట్‌లో.. అన్ని వర్గాలకు అన్యాయం

- వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ
- కూటమి ప్రభుత్వం బడ్జెట్‌తో ఎవరికీ ప్రయోజనం లేదు

అక్షర విజేత,అమరావతి:

బడ్జెట్ కేటాయింపుల్లో అన్ని వర్గాలకు తీరని అన్యాయం చేశారని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. ఏపీ అసెంబ్లీ ఆవరణలో ఆయన నేడు మీడియాతో మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వం ప్రజలను వంచించిందని ధ్వజమెత్తారు. కూటమి నేతలు హామీలను విస్మరించారన్నారు.అన్ని వర్గాలను కూటమి ప్రభుత్వం ముంచేసిందన్నారు.

కూటమి ప్రభుత్వం బడ్జెట్‌తో ఎవరికీ ప్రయోజనం లేదన్నారు. రైతులు, మహిళలు, యువత అన్ని వర్గాలను విస్మరించారని పేర్కొన్నారు. ధరల స్థిరీకరణ కోసం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూ.3వేల కోట్లు కేటాయించిందని, కూటమి ప్రభుత్వం కేవలం రూ.300 కోట్లు మాత్రమే పెట్టింది అని బొత్స ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆత్మ స్తుతి, పరనిందాగానే బడ్జెట్ సాగిందన్నారు. గత ప్రభుత్వాన్ని తిట్టడం.. చంద్రబాబు, లోకేష్‌ని పొగడడం తప్ప ఏమీ లేదన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని కూటమి ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందని ధ్వజమెత్తారు. కూటమి ఇచ్చిన వాగ్దానాల్లో అరకొరగా ఒకటి రెండు తప్ప ఏమీ చేయలేదని అంటూ ఇది ష్యూరిటీ కాదు.. ప్రజల మోసం అనాలి అంటూ వ్యాఖ్యానించారు బొత్స.

-మిగతా 2లో

## "భాషా సాహిత్యాలే వ్యక్తిత్వ వికాసానికి మూలం"

### ఆచార్య కంచర్ల గంగాధరరావు



అక్షర విజేత మంగళగిరి....!

నాగార్జున వర్సిటీ( ఫిబ్రవరి 28): భాషా సాహిత్యా లే వ్యక్తిత్వ వికాసానికి మూలం అని ఎ.ఎన్.యు.తాత్కాలిక ఉపకులపతి ఆచార్య కంచర్ల గంగాధరరావు పేర్కొన్నారు.వర్సిటీ లో రెండు రోజులుగా ఆర్ట్స్ కామర్స్%ఢ%లా కళాశాల ప్రాచార్యులు ఆచార్య ఎమ్.సురేష్ కుమార్ ఆధ్వర్యంలో. " కాల్పనికేతర సాహిత్య ధోరణులు 21 వ శతాబ్దము దక్షిణ భారత భాషలు అనే అంశం పై జరుగుతున్న జాతీయ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆచార్య రత్న షీలామణి గౌరవ అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆచార్య గంగాధరరావు మాట్లాడుతూ గత రెండు రోజులుగా దక్షిణ భారతదేశ భాషలలో సాహితీ అంశాలపై ఉర్దూ విభాగం వారు సదస్సును నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. హైదరాబాదులోని ఆచార్య కోయి కోటేశ్వరరావు విద్యార్థులకు నైతిక విలువలు పెంపొందటానికి సాహిత్యం ఏ విధంగా ప్రభావం చూపుతుందో తెలియజేసిన విధానం అందరినీ ఆకట్టుకుంది. శుక్రవారం ముగింపు సభలో రెండు రోజులుగా సదస్సులో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లను అందించారు.



## ఏపీలో విద్యను దేశంలోనే నెం.1గా తీర్చి దిద్దుతాం

- పయ్యావులకు నారా లోకేష్ ప్రశంసలు
- విద్యా శాఖకు అధిక నిధుల కేటాయించడం పట్ల హర్షం
- అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్
- విప్లవాత్మకమైన నిర్ణయమని ప్రశంస
- ఇచ్చిన మాట ప్రకారం 'తల్లికి వందనం' పథకానికి నిధులు

వివరాలు 2లో..

## వేద స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమం



వివరాలు 6లో..

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



# రూ.3.22వేల 359కోట్లు



ఏపీ బడ్జెట్‌ను మరి కొద్దిసేపట్లో బడ్జెట్ ను ప్రవేశ పెట్టనున్నారు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ , ఇక నేటి ఉదయం భేటి అయిన చంద్ర బాబు 25 - 26 ఆర్థిక సంవత్సర బడ్జెట్ కు ఆమోదముద్ర వేసింది.. విశ్వసనీయ సమాచారం మేరకు ఈసారి బడ్జెట్ రు.3.18 లక్షల కోట్ల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు.

కాగా,ఈ బడ్జెట్‌కు ముఖ్య లక్ష్యం రాష్ట్ర జీఎస్‌డీపీ వృద్ధి రేటు 15 శాతం సాధించడం.. 2.4 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందడమే. ఇందుకోసం మూలధన వ్యయాన్ని పెంచుతూ, దీర్ఘకాలిక ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని ప్రభుత్వం యత్నిస్తోంది. తమ పథకాల అమలుకు తగినంత నిధులు కేటాయించడమే కాకుండా, వాటి ఆర్థిక ప్రభావాన్ని సమీక్షించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. ముఖ్యంగా సూపర్ సిక్స్ పథకాల అమలుకు పెద్దపీట వేస్తోందనీ సమాచారం.

**సంక్షేమం ఆగకుండా..**

సూపర్ సిక్స్ పథకాల్లో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం 2.0, సామాజిక భద్రతా పెన్షన్లు, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ కీలకమైనవి. వీటిలో కొన్నింటిని ఇప్పటికే అమలు చేస్తున్నారు. మరికొన్నింటిని త్వరలోనే అమలు చేస్తామని కూటమి పెద్దలు ప్రకటించారు. ఈ హామీల అమలుకు భారీగా నిధులు కేటాయించాల్సి ఉంటుంది. రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్నా, సంక్షేమ పథకాలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

**రాజధాని అమరావతి పూర్తికి చర్యలు..**

రాజధాని అభివృద్ధిని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న చంద్రబాబు ప్రభుత్వం మూడేళ్లలో ?60,000 కోట్ల వ్యయంతో అమరావతిని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. వరల్డ్ బ్యాంక్, ఆసియా డెవలప్మెంట్ బ్యాంక్ వంటి అంతర్జాతీయ సంస్థల నుంచి ?30,000 కోట్ల పైగా రుణాలకు హామీ తెచ్చుకున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్ సందర్భంగా దీనిపై మరింత క్లారిటీ ఇవ్వనుంది. పట్టణ పునరుద్ధరణ ప్రాజెక్టులు, మెరుగైన రహదారి కనెక్టివిటీ, పరిశ్రమల వృద్ధి, పునరుత్పత్తి శక్తి రంగాల్లో పెట్టుబడులు బడ్జెట్‌లో ముఖ్య ప్రాధాన్యం పొందనున్నాయి.

**డిజిటల్ గవర్నెన్స్, ఐటీ హబ్‌లు..**

ముఖ్యంగా డిజిటల్ గవర్నెన్స్, ఐటీ హబ్‌ల అభివృద్ధి, తయారీ పరిశ్రమల వృద్ధి తదితర రంగాల్లో ప్రత్యేక నిధులు కేటాయించే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వ పథకాలతో సమన్వయం చేసుకుంటూ, రాష్ట్ర బడ్జెట్‌లో విద్య, ఆరోగ్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వనున్నారు. పాఠశాలల మౌలిక సదుపాయాల మెరుగుదల, ఉచిత ఆరోగ్య సంరక్షణ పథకాలు, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల బలోపేతం ఈ బడ్జెట్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.

**మౌలిక వసతులు, పరిశ్రమల పెట్టుబడులు..**

ఆర్థిక శాఖకు 28 శాఖల బడ్జెట్ సమీక్షలు పూర్తి కావడంతో, మంత్రులంతా తమ శాఖలకు అధిక నిధులు కేటాయించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఇరిగేషన్ మంత్రిత్వ శాఖ మాత్రమే



?37,000 కోట్లు కోరగా, ప్రభుత్వం ?27,000 కోట్లు కేటాయించేందుకు సిద్ధంగా ఉంది. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే ఈ పూర్తి స్థాయి బడ్జెట్, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని స్థిరపరిచేలా, సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, పరిశ్రమల పెట్టుబడులకు సమతుల్యత కల్పించేలా ఉండబోతోందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

## వ్యవసాయ బడ్జెట్ ను ప్రవేశపెట్టిన మంత్రి అచ్చెన్నాయుడు

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. ఇవాళ అసెంబ్లీలో బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. అయితే వ్యవసాయ బడ్జెట్ ను రాష్ట్ర మంత్రి కింజరాప్ అచ్చెన్నాయుడు వ్యవసాయ బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. 875 కిసాన్ డ్రోన్ వ్యవసాయ యాంత్రీకరణ కేంద్రాలు, వ్యవసాయ యాంత్రీకరణకు రూ.219 కోట్లు, విత్తన రాయితీ పంపిణీకి రూ.240 కోట్లు, రైతులకు వడ్డీలేని రుణాల కింద రూ.250 కోట్లు, అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ అమలుకు రూ.9,400 కోట్లు, ఉచిత పంటల బీమా కోసం రూ.1,023 కోట్లు కేటాయిస్తున్నట్లు మంత్రి తెలిపారు.



## పార్టీని నిర్లక్ష్యం చేస్తే అందరం మునుగుతాం

కష్టాల్లో కూడా మంచి బడ్జెట్ ప్రజలకు అందిస్తున్నాం అని అన్నారు ఎపి సిఎం చంద్రబాబు. ఇప్పటికే వైసీపీ పాలనలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని ప్రజలు గుర్తించారన్నారు. ఏపీ అసెంబ్లీ కమిటీ హాల్‌లో జరిగిన టీడీఎల్పీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ బడ్జెట్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్ళే బాధ్యత ఎమ్మెల్యేలదే అని ఆయన పేర్కొన్నారు. కొత్తగా వచ్చిన ఎమ్మెల్యేలు అవగాహన పెంచుకోవాలని సూచించారు.. వచ్చే ఎన్నికల్లో టికెట్ దక్కాలంటే ఇప్పటి నుంచే మీ పని తీరులో మార్పు రావాలని సున్నితంగా హెచ్చరించారు. మళ్లీ తాము సభకు రావాలని అనే భావనతో ఎమ్మెల్యేల పని తీరు ఉండాలని తెలిపారు. ఎంపీలు, ఎమ్మెల్యేల మధ్య సమన్వయం ఉండాలని చంద్రబాబు పేర్కొన్నారు. ఎక్కడా విభేదాలకు తావు లేదని, గ్రూపులు కడితే సహించేది లేదని హెచ్చరించారు.

రాబోయే ఎన్నికల్లో అందరూ మళ్లీ గెలవాలని అన్నారు. ఆర్థిక కష్టాలు ఉన్నా జాగ్రత్తగా ముందుకు వెళుతున్నామని చెప్పారు. నాయకుల పని తీరుపై తాను ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పిస్తున్నానని చెప్పారు. తాను త్వరలో మిమ్ములను పిలిపించి ప్రత్యేకంగా మాట్లాడుతానని అన్నారు. పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలని సూచించారు. పార్టీని వదిలేస్తే అందరం మునుగుతామని హెచ్చరించారు. అందుకనే పార్టీ కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నాయకులపై దృష్టి పెట్టాలని చెప్పారు. మీరు వాళ్లు కలుపుకొని వెళ్తేనే ముందుకెళ్లగలుగుతామని అన్నారు.



దెబ్బతిన్న రోడ్లను రెండు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. నియోజకవర్గంలో పనులు గురించి కూడా దృష్టి పెట్టాలని సీఎం చంద్రబాబు సూచించారు. దాదాపు రెండు గంటలసేపు జరిగిన ఈ సమావేశానికి టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు హాజరయ్యారు.

## కూటమి ప్రభుత్వం అన్ని వర్గాలకు అన్యాయం

మహిళలకు 15 వందలు, విద్యార్థులకు 15వేలు, రైతుకు 20వేలు కేటాయిస్తామని హామీ ఇచ్చారని. కేటాయింపులు మాత్రం అరకొరగా ఉన్నాయన్నారు. 81లక్షల మంది విద్యార్థులు ఉంటే 12వేల కోట్లు కావాలన్నారు కానీ కేటాయింపులు 9400 కోట్లు కేటాయించారని గుర్తు చేశారు.. మిగిలినవి ఏ విధంగా ఇస్తారు . ఎక్కడ సేకరిస్తారు? చెప్పలేదని అన్నారు.50 లక్షల మందికి గత ప్రభుత్వంలో రైతుభరోసా ఇచ్చాం అని బొత్స పేర్కొన్నారు. కానీ అన్నదాత సుఖీభవ ఇస్తే రూ.12 వేల కోట్లు కావాలని అయితే ఆ మేరకు బడ్జెట్ లో కేటాయింపులు ఏవని ప్రశ్నించారు బొత్స. మహిళలు, నిరుద్యోగుల ఊసే లేదన్నారు.. ఉచిత బస్సు పథకం పేరెత్తలేదన్నారు. రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉందన్నారు గత ప్రభుత్వంలో 3వేల కోట్లు మార్కెట్ ఇంటర్వెన్షన్ కోసం పెడితే.. ఇప్పుడు సున్నా తీసేసి 300 కోట్లు పెట్టారని ధ్వజమెత్తారు. మిర్చి రైతుల సమస్య పై పోరాటం చేస్తే జగన్‌పై కేసు పెట్టారన్నారు. ఒక్కో కిలో, ఒక్క క్వింటా, ఒక్క బస్తా అయినా కొన్నారా?. ఎంతసేపు పొగుడుకోవడం తప్ప రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని అన్నారు..

అంకెలే తప్ప అభివృద్ధి కానరాలేదు : ఎమ్మెల్సీ రవిబాబు

చంద్రబాబు, లోకేష్ ని పొగిడేందుకే సరిపోయింది. వెనుక బడిన తరగతుల అభివృద్ధి కి కేటాయింపులు లేవు. ఉత్పాదక రంగంపై కేటాయింపులు జరిగితే అభివృద్ధికి ఉపయోగపడుతుంది. ఉత్పాదకరంగంపై కేటాయింపులు లేవు. ప్రజలకు ఇచ్చిన హామీని పూర్తిగా మరిచారు. నిరుద్యోగులకు 3వేల హామీ బడ్జెట్‌లో లేదు. ఉత్పాదకరంగంపై కేటాయింపులు లేకుండా సంపద సృష్టి అంటే కేవలం మోసం చేయడమే.

బడ్జెట్ పేరుతో మోసం: ఎమ్మెల్సీ వరుదు కల్యాణి

ఇది పేదల వ్యతిరేక బడ్జెట్.. ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రజలను మోసం చేశారు. జగన్ కంటే ఎక్కువ ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చారన్నారు ఎమ్మెల్సీ వరుదు కల్యాణి. అధికారంలోకి వచ్చాకా ఒక్క హామీ అమలు చేయలేదని పేర్కొన్నారు. మహాశక్తికి కేటాయింపులే లేవన్నారు. నిరుద్యోగులను రూపాయి కూడా కేటాయింపు చేయకుండా నిట్టనిలువునా ముంచారన్నారు. 12 వేల కోట్లు తల్లికి వందనంకి కావాలని,.. కానీ కేటాయింపులు అరకొరగా కేటాయించారని అన్నారు. రైతుల్ని మోసం చేశారని, . కోటి 55 లక్షల మంది దీపం పథకానికి అర్హులైతే.. 95లక్షల కి కుదించారని మండిపడ్డారు కల్యాణి..4వేల కోట్లు అవసరం ఐయితే రెండున్నర వేల కోట్లు మాత్రమే కేటాయించారని ఫైర్ అయ్యారు. గత ప్రభుత్వాన్ని తిట్టడం, లోకేష్‌ని పొగిడే దానిపై పెట్టిన శ్రద్ధ.. బడ్జెట్‌పై పెడితే బాగుండేదన్నారు.

బడ్జెట్‌పై జరిగే చర్చల్లో పోరాటం చేస్తాం: ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి

ఆడబిడ్డ నిధి గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదంటూ వైసిపి ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి . వైఎస్ జగన్ ఐఆర్ ప్రకటించడంతో ఉద్యోగులను హ్యాపీగా ఉన్నారు. కూటమి ప్రభుత్వం సంవత్సరం అవుతున్న ఒక్క ఐఆర్ కూడా ప్రకటించలేదు. మెగా డీఎస్సీ అన్నారు. నోటిఫికేషన్ ఇవ్వలేదు. 5 లక్షల మంది కోచింగ్స్ తీసుకొంటున్నారు. నిరుద్యోగ భృతి గురించి కూడా ఎక్కడా మాట్లాడలేదు. ఫీజు రియంబర్స్‌మెంట్ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. బడ్జెట్‌పై జరిగే చర్చల్లో పోరాటం చేస్తాం.. వీసీలు 17 మందిని బలవంతంగా రాజీనామాలు చేయించారు. అన్ని ఆధారాలు బయట పెడతాం.. ఉన్నత విద్య మండలిలో తప్పులపై ఎంక్వయిరీ చేయిస్తాం.

అంకెల గారడీ మాత్రమే: ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయెల్రా

ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం అంకెల గారడీ మాత్రమేనని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయెల్ అన్నారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మూడు లక్షల కోట్ల బడ్జెట్‌లో పేదలకు ఒరిగేదేమీ లేదు. లక్ష కోట్ల అప్పులు తెచ్చిన మీరు అవి ఏం చేశారో చెప్పాలి. తల్లికి వందనం లో కోత పెట్టారు. చేనేతలను ఆదుకునే ఒక్క పథకం లేదు. గృహ నిర్మాణ కేటాయింపులు లేవు. బీసీ, ఎస్సీ, ఎస్టీలను ప్రభుత్వం మోసం చేసింది. గట్టిగా అడిగితే రెడ్ బుక్ రాజ్యాంగం అంటూ కేసులు పెడుతున్నారు అని బొమ్మి ఇజ్రాయెల్ మండిపడ్డారు.

## ఏపీలో విద్యను దేశంలోనే నెం.1గా తీర్చి దిద్దుతాం

**అక్షర విజేత,వెలగపూడి**

2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 3.22 లక్షల కోట్లతో ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ ను ప్రభుత్వం ప్రవేశపెట్టిన వి బడ్జెట్‌పై తాజాగా రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. అన్ని వర్గాల వారికి వెన్నుదన్నుగా బడ్జెట్ రూపొందిందని అన్నారు. ఏపీలో పాఠశాల విద్యను దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం ప్రణాళికబద్ధంగా ముందుకు సాగుతోందని ప్రశంసించారు.

ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందించాలని నిర్ణయించడం విప్లవాత్మకమైన నిర్ణయమని కొనియాడారు. ఇది స్థానిక సంస్థలపై ఆర్థిక భారాన్ని తగ్గించడమేగాక ఉపాధ్యాయులు, విద్యార్థులపై ఒత్తిడిని తగ్గిస్తుందన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం 'తల్లికి వందనం' పథకాన్ని 2025-26 ఆర్థిక సంవత్సరం నుంచి ప్రారంభించడానికి బడ్జెట్ లో నిధులు (రూ.9,407 కోట్లు) కేటాయించినట్లు తెలిపారు.రాష్ట్రంలో 1 నుంచి 12వ తరగతివరకు చదువుకునే ప్రతి విద్యార్థికి ఈ పథకాన్ని వర్తింపజేస్తామన్నారు. ఈసారి బడ్జెట్ లో పాఠశాల విద్యకు రూ. 31,805 కోట్లు, ఉన్నత విద్యకు రూ. 2,506 కోట్లు వెరసి రూ. 34,311 కోట్లు (గత ఏడాది కంటే రూ. 2,076 కోట్లు అధికం) కేటాయించడం ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతం చేయడంలో తమ చిత్తశుద్ధికి అద్దం పడుతోందన్నారు.

రానున్న ఐదేళ్లలో ఏపీ మోడల్ విద్యావ్యవస్థను తీసుకురావాలన్న తన సంకల్పానికి బడ్జెట్ లో తాజాగా కేటాయించిన నిధులు దన్నుగా నిలుస్తాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించడం హర్షణీయమన్నారు. దీంతో ఏపీ యువత అంతర్జాతీయ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఆస్కారం ఏర్పడుతుందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## ఆగ్జిలియం పాఠశాలలో ఘనంగా జరిగిన సైన్స్ దినోత్సవం

**అక్షర విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి:**




పట్టణంలోని ఆగ్జిలియం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థుల సైన్స్ ప్రదర్శనలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికిఅగ్జిలియం విద్యాసంస్థ పూర్వ విద్యార్థి స్పార్క్(సైంటిఫిక్ ప్రోగ్రాం ఫర్ అకాడమిక్ రీసెర్చ్ క్యూబ్)చైర్మన్ సాయి సందీప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సందీప్ విద్యార్థులకు సైన్స్ యొక్క ప్రాముఖ్యతను వివరించి,ఈ రోజుల్లో విజ్ఞానం,సాంకేతికత మన జీవితాలను ఎలా ప్రభావితం చేస్తున్నాయో గ్రహించడం ఎంతో అవసరమని.చిన్నప్పటి నుంచి కొత్త విషయాలు తెలుసుకోవాలనే ఆసక్తి పెంచుకోవాలి ఈ తరహా సైన్స్ ప్రదర్శనలు విద్యార్థులలో పరిశోధనా దృక్పథాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.విద్యార్థులు కొత్త ఆవిష్కరణల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు,ఉపాధ్యాయులు, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు ఈ వేడుకలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్య అతిథి తన పాఠశాల కాలాన్ని, సవాళ్లను,విజయాలనుగుర్తుచేసుకున్నారు.ఈ సందర్భంగా స్కూల్ సుపీరియర్ సిస్టర్ ప్రమిలా మాట్లాడుతూ చిన్న వయసులోనే సందీప్ ఇప్పటికే ఇస్రో స్పేస్ ట్యూటర్స్ ,సైబర్ ఎక్స్పెర్ట్ గా పలు సేవలు సమాజానికిఅందించారని,విద్యార్థులు సాయి సందీప్ ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఎందుకంటే.ఒక విద్యార్థి మా పాఠశాలలో చదివి,జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకొని మళ్లీ ఇదే పాఠశాలకు ముఖ్య అతిథిగా రావడం నిజంగా ఇది మా సంస్థకు గొప్ప గర్వకారణం అని పేర్కొన్నారు. ముఖ్య అతిథి సాయి సందీప్‌ను ఆక్సిలియం యాజమాన్యం ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శనలు ఇవ్వడంతో పాటు, విజ్ఞాన ప్రదర్శనలో అనేక ప్రయోగాలను అందుబాటులో ఉంచారు.ముగింపు సందర్భంగా సాయి సందీప్,ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ బహుమతులు అందజేశారు.విద్యార్థులు ఆయనను చూసి ప్రేరణ పొందారని,ఈ తరహా కార్యక్రమాలు మరింత ప్రోత్సాహాన్నిస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సాయిసందీప్‌తో సంభాషించి,ఆయా విషయాలపై జిజ్ఞాస వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్పార్క్ సీఈఓ ప్రదీప్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వివిధ ప్రదర్శలపై అవగాహన కల్పించారు.

## దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో పుష్పయోగం కార్యక్రమం



**అక్షర విజేత, దేవరపల్లి**

దేవరపల్లి మండలం పల్లంట్ల గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి మహోత్సవాలు భాగంగా ఆలయం వద్ద శ్రీ శ్రీనివాస కోలాట భజన మండలి సంగాయిగూడెం వారి కోలాట కార్యక్రమం నిర్వహించారు అనంతరం స్వామివారి పల్లకి సేవ కార్యక్రమం అంగరంగ వైభవంగా శివ నామ స్వరంతో బాణ సంచారంతో ఘనంగా నిర్వహించినారు అనంతరం స్వామివారి అమ్మవారి శ్రీ పుష్పయోగం కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులు మరియు ఆల్ ఇండియా విష్ణు సహస్ర నామ కల్చర్ ఫెడరేషన్ సభ్యులు బలుసు సత్యనారాయణ విజయలక్ష్మి దంపతులు పీటల మీద కూర్చున్నారు ఆలయ అర్చకులు వై. సుజన శర్మ, రామకృష్ణ శర్మ, ఆధ్వర్యంలో పూజ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం దంపతుల కు తాంబూలాల కార్యక్రమం నిర్వహించినారు అనంతరం స్వామివారి కి పవళింపు సేవ కార్యక్రమం నిర్వహించినారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొయ్యలమూడి సురేంద్ర నాథ్ చటర్జీ దంపతులు, మొక్కపాటి శ్రీనివాసరావు, గంధం సూర్యచంద్ర దంపతులు, తాళ్లూరి శ్రీనివాసరావు దంపతులు, ఎలమాటి రామారావు దంపతులు, నల్లమాటి జానకిరామయ్య దంపతులు, నల్లమాటి నాగేశ్వరరావు లలిత దంపతులు, కొయ్యలమూడి కాశి విశ్వనాథం, గీత దంపతులు , కొయ్యలమూడి వీరభద్ర తేజ పల్లవి దంపతులు కరుటూరి పానయ్య లక్ష్మి దంపతులు మరియు దేవరపల్లి మండల వివిధ ఆలయాల కమిటీల సభ్యులు తోట సత్యనారాయణ దంపతులు, గేలం వెంకటేశ్వరరావు దంపతులు, కరటూరి నరేంద్ర, వల్లభనేని దుర్గాప్రసాద్ దంపతులు, మునిపర్తి సత్తి బాబు మరియు గ్రామ పెద్దలు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు మరియు ఆలయం వద్దకు స్వామివారి తీర్థప్రసాదాలు, స్వీట్లు, పళ్ళు, అల్పాహారం, కమిటీ సభ్యులు అందజేశారు

# మంగళగిరి ఎయిమ్స్ హాస్పిటల్ పరిశీలనలో పెమ్మసాని

- ఇన్ పేషెంట్ ఔట్ పేషెంట్ వార్డులను పరిశీలించి పేషెంట్లతో మాట్లాడిన పెమ్మసాని
- హాస్పిటల్ సౌకర్యాలు వైద్యుల సేవలు తదితరాలపై పేషంట్ల నుంచి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్న పెమ్మసాని
- వైద్యాధికారులతో కలిసి సౌకర్యాలు సమస్యలు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు.
- అభివృద్ధి చేయాల్సిన పనులు సౌకర్యాలు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష











**అక్షర విజేత మంగళగిరి....!**

విభజిత ఆంధ్ర ప్రదేశ్ తర్వాత ఎయిమ్స్ వంటి కేంద్ర ప్రభుత్వ వైద్యశాలను 150 ఎకరాల్లో మంగళగిరిలో శ్రీ చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేయించారు.ఎయిమ్స్ కు కావలసిన విద్యుత్ సరఫరా, మంచినీటి సరఫరా గడిచిన ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం అందించలేకపోయింది.10 ఎకరాల అదనపు స్థలంతో పాటు పవర్, వాటర్ సప్లై టిడిపి అందించడం జరిగింది.95పైగా పేషెంట్లు ఇక్కది సేవలు, సౌకర్యాలతో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.స్టేట్ గవర్నమెంట్ తో పాటు సెంట్రల్ గవర్నమెంట్ తో కో-ఆర్డినేషన్ సాధ్యపరిచేందుకు ఇక్కడ వివరాలు తెలుసుకుంటున్నాము.960 బెడ్స్ కావలసి



ఉండగా కేవలం 600 మాత్రమే అందుబాటులో ఉన్నాయి. అలాగే ఐసియులో 96 కావలసి ఉండగా 20 మాత్రమే పడకలు అందుబాటులో ఉన్నాయి.2 లక్షల 73 వేలకు పైగా పేషెంట్లు ఇక్కడ సేవలు పొందుతున్నారు.మరింత ఎక్కువ మంది పేషెంట్లకు సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఫార్మసీ మెడికల్ స్టోర్స్ షార్టేజ్, తక్కువ బస్సులు, బస్సు షెల్టర్లు లేక పేషెంట్లు ఇబ్బందులు పడుతున్నారు.నారా లోకేష్ గారు ఆధ్వర్యంలో ఒక రెండు బస్సులను అందించబోతున్నారు. ఎలక్షన్ కోడ్ ముని గీయగానే ఆ రెండు బస్సులు అందుబాటులోకి వస్తున్నాయి. ఈ బస్సులు అందజేసిన నారా లోకేష్ గారికి ధన్యవాదాలు ఇన్ పేషెంట్లు కొన్ని రోజులు హాస్పిటల్లో ఉండాల్సిన అవసరం ఉంటుంది. అలాంటి వారికి ధర్మశాలను మరింత అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకొచ్చే చర్యలు చేపట్టబోతున్నాం. అంబులెన్స్ సర్వీస్ బయట నుంచి వచ్చిన వారికి అధికంగా ఛార్జ్ చేయడంపై చర్యలు తీసుకోబోతున్నాం. చార్జీలు కంటే ఎక్కువ వసూలు చేయకూడదని సూచీ బోర్డులు ఏర్పాటు,చేయబోతున్నాం.చంద్రబాబు నాయుడు గారు, నరేంద్ర మోదీ గారు అనుకున్న విధంగా కంటే ఎక్కువ అభివృద్ధి చేసేందుకు నారా లోకేష్ గారితో కలిసి చర్యలు తీసుకుంటున్నాం.23 ఆపరేషన్ థియేటర్లో ఉండాల్సి ఉండగా 12 మాత్రం కొద్దిగా ఆలస్యం అవుతున్నాయి. అలాగే స్టాఫ్, సర్జన్లు మరింత మందిని త్వరలో నియమించుకునేలా ప్రయత్నిస్తాం.ఒక వెండర్ చేతిలోనే క్యాంటీన్ ఉండడం కూడా సమస్య అవుతుందని తెలియడంతో, మరిన్ని అదనపు టెండర్లను ఆహ్వానించాలని సూచించాం. గడిచిన వైసిపి ప్రభుత్వం కనీసం వాటర్, విద్యుత్తు కూడా ఇవ్వలేని పాలన చేసింది. టిడిపి వచ్చాక మాత్రమే ఆయా సౌకర్యాలు అందుబాటులోకి తేవడం జరిగింది.

---

## ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం




**అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో**




నందవరం ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశాలకు ఆన్లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పి.లక్ష్మీ నారాయణ తెలిపారు.ఫిబ్రవరి 25నుంచి మార్చ్ 31వరకు ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నట్లు,ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 20 న నిర్వహించనున్నట్లు తెలిపారు.పరీక్ష ఫీజు ఓసి ,బీసీ విద్యార్థులకు150 రూపాయలు,ఎస్సి ,ఎస్టీ విద్యార్థులకు 75 రూపాయిలు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు.ప్రవేశాలకు సంబంధించి ఏవైనా సందేహాలు మరియు ఇతర వివరాల కొరకు 6300603066 నంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని అన్నారు.

# ఫోన్ కొట్టు... మందు పట్టు..

**ఏటీఎం అంటే ఎనీ టైం మనీ అది ఒకప్పటి మాట.ఇప్పుడు ఎనీ టైం మందు.**

**కట్టడి చేయలేకపోతున్న అధికారులు.**

**బెల్టుషాపులకు కావాల్సినంత మద్యాన్ని సరఫరా చేస్తున్న మద్యం దుకాణాదారులు.**

**అక్షర విజేత,ప్యాపిలి:**

పెళ్లిళ్ల సీజన్ కావడంతో గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుంది.పట్టణంతో పాటు పలు గ్రామాల్లో మద్యం బెల్ట్ షాపులు ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయాయి. గతంలో కంటే రెండు రెట్లు అధికంగా బెల్ట్ షాపులు పెరిగాయని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజువారి కూలి పనికి పోయి తెచ్చిన కూలి డబ్బులను తాగుడుకే తగలేస్తున్నారని, కుటుంబాలు ఆర్థికంగా చితికి పోయి, అప్పులపాలై పిల్లాపాపలతో దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నామని,మహిళలు కన్నీటి పర్వం అవుతున్నారు. పోలీసులు దాడులు చేసి కేసులు నమోదు చేసిన మద్యం బెల్ట్ షాపులు ఆగడం లేదని మహిళలు అంటున్నారు..

24 గంటలూ..మద్యం అందుబాటులో

మద్యం దుకాణాలకు,బార్లకు నిర్ణీత వేళలు ఉన్నాయి.కానీ గ్రామాల్లో నిర్వహించే బెల్ట్ షాపులలో అమ్మకాలు మాత్రం 24/7 అన్న రీతిలో సాగుతున్నాయి. ఏటైంలో ఫోన్ చేసిన మద్యం ఎక్కడకావాలంటే అక్కడికి తెచ్చి డోర్ డెలివరీ చేస్తున్నారు. మద్యం దుకాణాల్లో దొరకని బ్రాండ్లు, ఇతర రాష్ట్రాలకు చెందిన అన్ని రకాల మద్యం బ్రాండ్లు బెల్ట్ షాపుల్లో దొరుకుతున్నాయని,మద్యం ప్రియులు గుసగుసలాడుతున్నారు.

**అదనంగా బాదుడు.**

బెల్ట్ నిర్వాహకులు సీసాకు అదనంగా రూ50 నుండి 70 రూపాయల వరకు తీసుకుని అమ్మకాలు. సాగిస్తున్నారు. మండలంలోని గ్రామాలలో ఎక్కడ చూసినా బెల్టుషాపులు ఉండటంతో గ్రామ పరిసరాలు మందు సీసాలతో కళకళలాడుతున్నాయి. మద్యం వ్యాపారులు గ్రామాల బెల్టు నిర్వాహకులకు కావలసినంత సరుకు



ఇస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని మహిళలు, ప్రజలు కోరుతున్నారు.

## ద్రాక్ష పండ్లతో బాలత్రిపుర సుందరి దేవికి అలంకరణ...

**అక్షరవిజేత,భీమవరం :**



అమావాస్య సందర్భంగా భీమవరం మెంటేవారి తోట లోని శ్రీబాల త్రిపుర సుందరి అమ్మవారికి శుక్రవారం ద్రాక్ష పండ్లతో ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో పట్టణానికి చెందిన జనుపాముల సాయి సతీష్, సుష్మా కనక మహాలక్ష్మి దంపతులచే కొమ్ము శ్రీనివాస్ అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ద్రాక్ష పండ్లతో పూజ చేసి ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయ ప్రాంగణంలో హెూమం నిర్వహించారు.అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, బాల త్రిపుర సుందరి మహిళ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# కోటప్పకొండ తిరుణాలకు రికార్డ్ స్థాయిలో ఆదాయం



**గత ఏడాది కంటే రూ14,19,945 లు అధిక ఆదాయం.: ఈఓ డి.చంద్రశేఖరరావు.**

**అక్షర విజేత కోటప్పకొండ**

కోటప్పకొండ అనగానే...అందరికీ గుర్తొచ్చేది మహా శివరాత్రి తిరునాళ్లు, ప్రభలు. రంగురంగుల విద్యుత్ దీప కాంతుల్లో.. అశేష భక్త జన సందోహం మధ్య జరిగే కోటయ్య ఉత్సవాలకు ఏపీలోని భక్తులతో పాటు.. పొరుగు రాష్ట్రాల భక్తులు కూడా విచ్చేస్తుంటారు. మహాశివరాత్రి పర్వదినాన కోటప్పకొండ మొత్తం శివనామస్మరణతో మారుమ్రోగిపోయింది లక్షలాది మంది భక్తుల రాకతో త్రికూట పర్వతం సందడిగా మారింది. తమ ఇష్టదైవానికి శివుడు కి మొక్కులు చెల్లించుకుని భక్తులు తన్మయత్వం పొందారు. ఫిబ్రవరి 26న మహా శివరాత్రి సందర్భంగా.. కోటప్పకొండ తిరునాళ్లకు విచ్చేసిన భక్తులు ఆ త్రికోటేశ్వరుడిని దర్శించుకుని.. వివిధ రూపాల్లో స్వామివారికి రూ.1కోటి 77లక్షల 68వేల172లు ఆదాయాన్ని సమర్పించారు. వివిధ రకాల పూజ టిక్కెట్ల ద్వారా రూ.65,01,070 ప్రసాదాల విక్రయాల ద్వారా రూ.38,17,395 లు అన్నదానం ఇతర స్కీముల ద్వారా 1,01,789 హుండీల కానుకల ద్వారా రూ.73,47,918లు ఆదాయం వచ్చినట్లు ఆలయయ అధికారి డి.చంద్రశేఖర్ రావు తెలిపారు.

# 7వ రోజుకు చేరిన పి.పి కుంట గుడిశ వాసుల రిలే నిరాహార దీక్షలు

**రెవిన్యూ అధికారులు ఇండ్ల పట్టాలపై నిర్దిష్ట హామీ ఇవ్వకపోతే 48 గంటల దీక్షకు పూనుకుంటాం. సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్**






అక్షరవిజేత,బద్వేల్/నెల్లూరు బ్యూరో

గోపవరం మండలం పి.పి కుంట వద్ద నివసిస్తున్న పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని మౌలిక సౌకర్యాలు కల్పించాలని రెవిన్యూ అధికారుల కవ్వింపు చర్యలు మానుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఐ నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారం ఏడో రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలను సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిలువు నీడలేని పేదలు తన సంవత్సరం పైబడి ఎలాంటి సౌకర్యాలు లేకపోయినా ఇక్కడ చిన్నపాటి గుడిసెలు రూములు వేసుకొని జీవనం సాగిస్తుంటే అలాంటివారికి గత ప్రభుత్వంలో అన్యాయం జరిగిందని కనీసం ఈ ప్రభుత్వంలో అయినా న్యాయం జరుగుతుందని ఆశించినప్పటికీ అధికారులు స్పందించకపోవడం బాధాకరమని ఏడు రోజులుగా ఒక పూట భోజనం చేయకుండా దీక్ష పూనుకుంటే అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమని దీక్షా శిబిరాల దగ్గరికి వచ్చి హామీ ఇవ్వకపోతే ఈ దీక్షలను ఆదివారం కార్యాలయం దగ్గరికి మార్చి 48 గంటల దీక్ష పునుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూ పోరాట కమిటీ కన్వీనర్ పీ.వీ రమణ, మండల కార్యదర్శి పెంచలయ్య, మహిళా సమాఖ్య నాయకురాలు విజయమ్మ,శాఖా కార్యదర్శి వెంకటయ్య,సహాయ కార్యదర్శి ఓబులేసు, కమిటీ సభ్యులు గురయ్య, ఓబులమ్మ, లక్ష్మమ్మ మరియు రమాదేవి పాల్గొన్నారు.



## గొప్పగా సైన్స్ డే ప్రదర్శన...









అక్షర విజేత చీమకుర్తి

స్థానిక చీమకుర్తి పట్టణంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు సైన్స్ డే ప్రదర్శన సందర్భంగా ఒకటవ తరగతి నుండి 9వ తరగతి వి విద్యార్థులచే విజ్ఞాన పరమైన ప్రాజెక్టులను తయారుచేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల ప్రిన్సిపాల్ వై. రామకృష్ణ విచ్చేసి ప్రదర్శనను చూసి పిల్లల్లో సృజనాత్మకమైనటువంటి నైపుణ్యత కలిగిన సైన్స్ పరంగా మరెన్నో ప్రయోగాలను ప్రదర్శించాలని భవిష్యత్తులో సాంకేతికమైనటువంటి ప్రయోగాలు మరెన్నో చేయాలని మనస్ఫూర్తిగా తమ సందేశాన్ని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల తోపాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.










## జిల్లాలోని పశువుల రైతులు జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకమును సద్వినియం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి...**



లిఅక్షరవిజేత,భీమవరం:

శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం గోడపత్రికను సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు. మార్చి ఒకటి నుండి మార్చి 30 వరకు జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు, బ్రూసెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాలను ఉచి తంగా వేయడం జరుగుతుం దని తెలిపారు. గాలికుంటు వ్యాధి వలనలి పశువులకు తీవ్రమైన జ్వరం మరియు నీరసం, నోటి నుండి తీగల మాదిరి చొంగ, నోరు మరియు కాలి గిట్టల మధ్య పుండ్లు, కొద్దిపాటి ఎండకు కూడా రొప్పడం, చూడి పశు వులు ఈసుకుపోవడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. దీని కారణంగా పాల ఉత్పత్తి మరియు పని సామర్థ్యం ఘనంగా తగ్గిపోవడం – రైతుకు ఆర్థిక నష్టం, పాలు త్రాగే దూడలలో మరణాలు, వైద్యం నిర్లక్ష్యం చేస్తే పశువులు చనిపోవడం జరుగుతుం దన్నారు. గాలికుంటు వ్యాధి నిరోధక టీకా వేయించడం వలనలి పశువుల్లో తగ్గే పాల ఉత్పత్తిని శాశ్వత నివారణ, మగ పశువుల్లో తగ్గే పని సామర్థ్యాన్ని పూర్తిగా అరికట్టడం, దూడల్లో మరణాలు తగ్గించి, ఆరోగ్యంగా ఎదగడానికి ప్రయోజనాలు కలుగుతాయన్నారు. నాలుగు నెలలు దాటిన ప్రతి పసుపుకు తప్పనిసరిగా నాలుకంటూ వ్యాధి నివారణ టీకాను ఇప్పించాలన్నారు.బ్రూసెల్లోసిస్ వ్యాధి వలనలి పశువులకు జ్వరం, బలహీనత, చూడి ఆఖరి దశలో గర్భస్రావం, గర్భస్రావ మట్టు, మాయ వేయకపోవడం, చూడి నిలవకపోవడం, మగ పశువులలో వృషణాల వాపులు, కీళ్ళవాపు, వంధత్వం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. దీని కారణంగా పశువుల గర్భస్రావాలు, మాయ మరియు పాల ద్వారా ఇతర జంతువులకు వ్యాపిస్తుందని, వ్యాధి సోకిన పశువుల నుండి మనుషులకు సోకుతుం దన్నారు. బ్రూసెల్లోసిస్ వ్యాధి నివారణ మరియు నియంత్రణకు పశుసంవర్ధక శాఖ అన్ని పశువైద్యశాలలో లేదా పశు పోషకుని ఇంటి వద్దనే సంవత్సరానికి మూడు విడతలుగా ఉచితంగా బ్రూసెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాలు వేయటం జరుగుతుందన్నారు. 4 – 8 నెలల వయస్సు గల పెయ్య దూడలకు తప్పనిసరిగా టీకా వేయించాలన్నారు. పాలను ఎల్లప్పుడూ బాగా మరిగించి వినియోగించుకోవాలన్నారు. వ్యాధిగ్రస్థ పశువు మిగిల్చిన మేత, గర్భస్రావ మట్టు, మాయ, పిండాలను గొయ్యి తీసి పూడ్చిపెట్టాలని తెలిపారు.గోడ ప్రతి ఆవిష్కరణలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి కె.మురళీకృష్ణ, డిడి జవ్వారు హుస్సేన్, సహాయ సంచాలకులు గేదెల సత్యనారాయణ పాల్గొన్నారు.

## నిషేధిత భూమి నందు ఇంటి పట్టాలు ఇవ్వరాదు అంటున్న .ఎఫ్. ఆర్.టి. ఐ. జిల్లా కార్యదర్శి బొగ్గుల,తిక్కన్న



అక్షర విజేత మంత్రాలయం

మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 262/%ూా%3 నందుగల 3.30సెంట్లు భూమిలో ఎలాంటి ఇంటి పట్టాలు ఇవ్వరాదని ఫోరం ఫర్ ఆర్టీఐ జిల్లా కార్యదర్శి బొగ్గలు తిక్కన్న పేర్కొన్నారు శుక్రవారం మండల తహశీల్దార్ కార్యాలయంలో,తహశీల్దార్ గీతా ప్రియదర్శిని కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో సర్వేనెంబర్ 262 /%ూా%3నందు ఉన్న ప్రభుత్వ బరెల్ గ్రౌండ్ లో 3. 30 సెంట్లు ఓపెన్ సైటు కలదని ఈ భూమి ప్రభుత్వ ఆర్ఎస్సార్ రికార్డు ప్రకారం స్మశానమని అందులో ఇది నిషిద్ధ భూమిని సదరి స్థలంలో కొంతమంది గృహాల ఉన్న అనర్హులు కొట్టాలు వేసుకొని కబ్జా ప్రయత్నంలో ఉన్నారని ఆయన పేర్కొన్నారు ఈ భూమిని 2016 సంవత్సరం నుండి కబ్జా కాకుండా కాపాడడం జరుగుతుందని ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ ప్రయోజనాలు కొరకు మాత్రమే ఈ స్థలమును వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఇటీవల సమస్య లేని ప్రభుత్వ భూముల్లో కొట్టాలు వేసుకున్న వారు పట్టాలకు అప్లై చేసుకోండి అని ప్రభుత్వం ఆదేశించడం జరిగిందని కావున తహశీల్దార్ వారు పొరపాటున కూడా సమస్య ఉన్న నిషేధిత భూమిలో మాత్రమేపట్టాలు ఇవ్వడం గానీ దరఖాస్తులు స్వీకరించడం గాని చేయకూడదని విన్నవించారు. ఈ సర్వేనెంబర్లో మా గ్రామానికి చెందిన కమ్మరి పరమేష్ అనే వ్యక్తి,అమాయక దళితులతో సెంటుకు 5000 వేలు,మూడు సెంట్లు 20000నగదు,

వేల రుపాయలుదండు కొని,(గడచిన) వెనుకటి,తేదీ, నెల, సంవత్సరము, వేసి ఫేక్ పట్టాలు క్రియేట్ చేసి తానే విఆర్వో ఆర్ ఐ.ఇన్సల్ వేసి తహశీల్దార్ సంతకాలతో, సీల్ వేసి ఫేక్ పట్టాలు ఇస్తున్నారని త్వరలో వీటిపై జిల్లా కలెక్టర్ దృష్టికి,జరుగుతుందని ఆయన తెలిపారు.

## నవోదయ విద్యాలయంలో ఘనంగా జాతీయ స్కైన్స్ దినోత్సవం



అక్షర విజేత ఎమ్మిగనూరు

ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త చంద్రశేఖర్ వెంకటరామన్. 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్‌ను కనుగొనడంతో ఆ రోజును జాతీయ స్కైన్స్ దినోత్సవంగా జరుపుకుంటాం. భౌతికశాస్త్రంలో రామన్ చేసిన అపారమ్కైన సేవలకు గుర్తింపుగా నోబుల్ బహుమతి వచ్చింది. ఆయన గౌరవార్ధం ప్రతి ఏటా భారత ప్రభుత్వం ఫిబ్రవరి 28వ తేదీని జాతీయస్కైన్స్ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించింది.ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ టీచర్ బి. కృష్ణ మాట్లాడుతూ జాతీయ స్కైన్స్ దినం యొక్క విశేషాన్ని పిల్లలకు చక్కగా వివరించారు.

తెలుగు టీచర్ కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రతి దినం మనం టెక్నాలజీ తోనే జీవనం గడుపుతున్నామని టెక్నాలజీ లేనిదే మనం జీవించలేని పరిస్థితికి వచ్చామని, స్కైన్స్ అనేది మానవ జీవన పరిణామ క్రమంలో ఎంతటి ప్రాముఖ్యతను కలిగి ఉన్నదో విద్యార్థులకు ఉదాహరణలతో చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ ఈ. పద్మావతి. మాట్లాడుతూ విద్యాలయంలో అందుబాటులో ఉన్న అటల్ టింకరింగ్ ల్యాబ్ లో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని కొత్త ఆవిష్కరణకు అంకురార్పణ చేయాలని విద్యార్థులను కోరారు. విద్యార్థులు చిన్న వయసు నుండే పరిసరాలను పరిశీలించాలని కొత్త ఆవిష్కరణకు పదును పెట్టాలని తెలిపారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని అందిపుచ్చుకొని విద్యార్థులు పరిశోధనా రంగంలోకి అడుగు పెట్టాలని వారు కోరారు. రామన్ కాలం నాటికి ఉన్న అరకొర సదుపాయాలతోనే మన దేశ విజ్ఞాన కిరణాలను నలుదిశలా ప్రసరింపజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే సివి రామన్ జీవిత విశేషాలను తెలిపే వీడియోను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో. ప్రిన్సిపాల్ ఈ .పద్మావతి. వైస్-ప్రిన్సిపాల్ కె. చంధీరన్, ఎ.కె.బసవరాజ్,బి.కృష్ణా, శిరీష, శివాజీ రావు, శ్రీనివాసరావు,వెంకటేష్,అంజుమ్,మీనాచంద్రన్,శశికిరణ్,తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసారు.



# రైతులను ప్రకృతి సాగుకు ప్రోత్సహించి, వారికి మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాన్ని కల్పించాలి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి










**అక్షరవిజేత,భీమవరం:**

నేలలో జీవవైవిద్యాన్ని పెంపొందించేందుకు 2025-26 సం.కు పకృతి సాగుకు రూపొందించిన ముందస్తు ప్రణాళికపై జిల్లా స్థాయి కన్వర్జెన్సీ వర్క్ షాప్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన శుక్రవారం జిల్లా కలెక్టరేట్ పిజిఆర్ఎస్ హాల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఎరువులు, పురుగు మందులు వాడని ప్రకృతి వ్యవసాయాన్ని పెంపొందించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 2024-25 సంవత్సరంలో 13 వేల ఎకరాలలో పకృతి పంటల సాగు చేయగా, ఈ సంవత్సరం 50 వేల ఎకరాలను లక్ష్యంగా చేసుకొని ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేయడం జరిగిందన్నారు. ప్రకృతి సాగు వలన పురుగు మందులు ఖర్చు బాగా తగ్గుతుందని, పండించిన పంటలకు మార్కెట్ విలువ కూడా ఎక్కువగా ఉంటుందన్నారు. రైతులను ప్రోత్సహించడంతోపాటు మార్కెటింగ్ వెసులుబాటును కూడా కల్పించినప్పుడే రైతులు పెద్ద ఎత్తున ప్రకృతి సాగుకు మళు ్ళతారన్నారు. గుర్రపు డెక్కన్ సద్వినియోగం చేసుకునేలా కంపోస్టుగా తయారుచేసి వినియోగించేందుకు ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి సోమవారం భీమవరం కలెక్టరేట్లో కూరగాయలు ఆకుకూరలు, బియ్యం, బెల్లం, పెరటి తోటలకు ఉపయోగించే రసాయనాలు, తదితరాలను ఆర్గానిక్ ఉత్పత్తుల అమ్మకాలను చేపట్టడం జరిగిందని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే భీమవరం పట్టణంలోని ప్రకాశం రోడ్డు, జువ్వలపాలెం రోడ్డు లోని రెండు ప్రముఖ కూడళ్లను గుర్తించి కూరగాయలు తదితర ఆర్గానిక్ ఉత్పత్తులను అమ్మకాలకు చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. పకృతి సాగులో రైతు కష్టాన్ని తగిన ఫలితం తప్పకుండా ఉండాలని, రసాయనాలు పురుగుమందులతో పండించిన కూరగాయల కంటే కొంత ఎక్కువ మొత్తం ధరలను నిర్ణయించి కూరగాయలను విక్రయించాలన్నారు. ఆర్గానిక్ కూరగాయలు రుచి చాలా బాగుంటుందని, దీనితోపాటు ప్రజలకు ఆరోగ్యం కూడా చేకూరుతుందన్నారు. రైతులు పెద్ద మొత్తంలో కూరగాయలు పండించినట్లయితే జిల్లాలోని వసతి గృహాలు, పాఠశాలలో భోజనాలలో వినియోగించేందుకు ఆలోచన చేస్తామన్నారు. తద్వారా పిల్లలకు కూడా మంచి పోషకాహాలు అంది ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని 383 గ్రామపంచాయతీలలోని 76 గ్రామపంచాయతీలలో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్డ్ న్యాచురల్ ఫార్మింగ్ (ఏపీ సీఎన్ఎఫ్) పథకాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో మొత్తం 409 రైతు సేవా కేంద్రాలు ఉండగా 97 ఆర్ఎస్కేలు ఈ పథకం అమలు పరిధిలో ఉన్నాయన్నారు. జిల్లాలోని 20 మండలాల్లో 956 గ్రామ సంస్థలు (వివోస్) ఉండగా 175 వివోస్ ఈ పథకాన్ని 76 గ్రామపంచాయతీలలో నిర్వహిస్తున్నాయన్నారు. సహజ వ్యవసాయ పద్ధతులు, సహజ వ్యవసాయ ఇన్‌పుట్ తయారీ పద్ధతులపై రైతు సేవ కేంద్రాల్లో రైతులకు అవగాహన, శిక్షణా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.

సాంప్రదాయ రైతులను సహజ వ్యవసాయం పద్ధతులను అనుసరించడానికి ప్రేరేపించాలన్నారు. దీని కొరకు ఋతుపవనాలకు ముందు బహుళ మొక్కల జాతుల నవదాన్య పొడి విత్తనాలను వెదజల్లి నేలలో సేంద్రీయ పదార్థం, సేంద్రీయ కార్బన్ కంటెంట్‌ను పెంచడానికి నవధాన్యాల కిట్లను అందజేయాలన్నారు. గ్రామ సంస్థలు స్వయం సహాయక సంఘాలతో సమావేశాలను ఏర్పాటు చేసి రసాయన అవశేషాలులేని ఆహార ధాన్యాలు మరియు కూరగాయలను పొందడానికి సహజ వ్యవసాయంపై అవగాహన కల్పించడం, అలాగే సహజ వ్యవసాయ కిచెన్ గార్డెన్‌ల అమలుపై అవగాహన కల్పించాలన్నారు. స్వచ్ఛంద - స్వర్ణాంధ్ర పేరిట విత్తనాలను సేకరించి స్వయం సహాయక సంఘ సభ్యుల గృహాల ఆవరణలో లేదా పైకప్పు లో సహజ వ్యవసాయ కిచెన్ గార్డెన్‌లను పెంచేలా చేయడంతో పాటు, మిగిలిన సహజ వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించేలా ప్రోత్సహించాలన్నారు. ఆసక్తి కలిగిన స్వయం సహాయక సంఘాలు వ్యవసాయ రైతులకు, సహజ వ్యవసాయ కిచెన్ గార్డెన్ ప్రాక్టీషనర్లకు సహజ వ్యవసాయ ఇన్‌పుట్‌లు, పీఎండీఎస్ సీడ్ కిట్‌లు, కిచెన్ గార్డెన్ సీడ్ కిట్‌లను సరఫరా చేయడానికి ఎంపిఎం దుకాణాలను ఏర్పాటు చేయాలన్నారు. పిఎండిఎస్ఎన్ సీడ్ కిట్‌లు (నవధాన్యాలు), కిచెన్ గార్డెన్ సీడ్ కిట్‌ల తయారీకి ఎస్ హెచ్ జిలు లేదా గ్రామ సంస్థలు రుణాలను సేకరించి విత్తనాల కిట్ లను రైతులకు, ఎస్ హెచ్ జి మహిళలకు సహేతుకమైన లాభంతో అమ్మకాలను చేపట్టాలన్నారు.తొలుత వర్క్ షాప్ లో పాల్గొన్న రైతులు, అధికారులతో పకృతిని ప్రేమించడంతోపాటు, పర్యావరణానికి హానిలేని పకృతి వ్యవసాయాన్ని పాటిస్తామని జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, పిడి డిఆర్డిఏ ఎం ఎస్ ఎస్ వేణుగోపాల్, ఉండి కెవికె డైరెక్టర్ మల్లికార్జున రావు, పకృతి సాగు డిపిఎం నూకరాజు, డిస్టిక్ ఆర్టికల్చర్ అధికారి పి.దేవనంద కుమార్, వ్యవసాయ శాఖ ఏడీలు, ఎం ఏ ఓ లు, ఏ పీఎం లు, వీఏవోలు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని అభ్యర్ధించిన ప్రత్తిపాటి పుల్లారావు

**బడ్జెట్ కేటాయింపులు అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా ఉన్నాయని బాబుకి ధన్యవాదాలు తెలిపిన ప్రత్తిపాటి పుల్లారావు**



**అక్షర విజేత చిలకలూరిపేట**

అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి ని కలిసి,చిలకలూరిపేట నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించాలని మాజీ మంత్రి వర్యులు, స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కోరడం జరిగింది. కొండవీడు కోటను పర్యటక రంగంలో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు ఉన్న అవకాశాలను బాబు కి ప్రత్తిపాటి పుల్లారావు వివరించడం జరిగింది. జాతీయ రహదారి నుండి టన్నెల్ మార్గం ద్వారా కొండవీడు ఘాట్ రోడ్డును అనుసంధానం చేయడం ద్వారా టూరిజం పెద్ద ఎత్తున పెరిగే అవకాశం ఉన్నదని, రాజధాని అమరావతికి అత్యంత సమీపంలో ఉన్న చారిత్రక పర్యటక ప్రాంతం కొండవీడు అని బాబు కి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. అలాగే పట్టణంలో ఉన్న టిడ్కో గృహ సముదాయానికి మౌలిక వసతులు కల్పించడానికి నిధులు కేటాయించాలని, పట్టణ వాసులకు నిరంతరం తాగు నీటిని అందించే ప్రతిష్ఠాత్మక అమృత్ పథకానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించాలని కోరారు.ప్రత్తిపాటి పుల్లారావు కోరిన పలు అంశాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందించడం జరిగింది. అలాగే నిన్న జరిగిన శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలలో బాగా కష్టపడి పని చేశారని ప్రత్తిపాటి పుల్లారావును ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అభినందించడం జరిగింది. అలాగే నేటి బడ్జెట్ కేటాయింపులు రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి దోహదం చేసేలా ఉన్నాయని,రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే విధంగా కేటాయింపులు ఉన్నాయని ముఖ్యమంత్రినారాచంద్రబాబునాయుడు కి ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు ధన్యవాదాలు తెలియజేశారు.

# సైన్స్ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న డి.ఇ.ఓ ఎల్. చంద్రకళ

**ప్రాథమిక పాఠశాల స్థాయిలో సైన్స్ ఎగ్జిబిషన్ జరగడం సంతోషదాయకం.: డీఈవో.**
**ఎన్.ఉమామహేశ్వరి ని దుశ్శాలువ తో సత్కరించిన డి.ఇ.ఓ.**






**అక్షర విజేత ఎడ్లపాడు**

ఎడ్లపాడు మండలం లోని మైదవోలు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రముఖ శాస్త్రవేత్త సివి రామన్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన సైన్స్ దినోత్సవాన్ని పల్నాడు జిల్లా విద్యాశాఖాధికారిణి ఎల్. చంద్రకళ రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ముందుగా సి.వి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి ఆవిష్కరించారు. సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి ఐదవ తరగతి వరకు ఉన్న విద్యార్థులంతా సైన్స్ కి సంబంధించిన ప్రయోగాలు, గణితానికి సంబంధించిన చతుర్విధ ప్రక్రియలను 'లెర్నింగ్ బై డూయింగ్' అనే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని అన్ని వర్కింగ్ మోడల్స్ తయారు చేశారు.భాగహార యంత్రం, భాషాభాగాలకు సంబంధించిన నమూనాలు (మోడల్స్) , ఒత్తుల బుట్ట, స్థాన విలువలు, కమ్యూనికేషన్ ప్రిపోజిషన్, వాట్సాప్ స్పీచ్,పద్యాల బుట్ట, నీటిని శుభ్రపరచు విధానము, తిథులు, ఇల్లు-రకాలు.. ఇలా ఇంకా కోకరిక్యులర్ విభాగంలో కాఫీ పెయింటింగ్, లో కాస్ట్ తో తయారు చేసిన బ్యాగులు, బుట్టలు, ఫోటో ఫ్రేములు, గ్లాస్ పెయింటింగ్స్ లాంటి కళాఖండాలు కూడా ప్రదర్శించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి చంద్రకళ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలస్థాయిలో ఇటువంటి సైన్స్ ఎగ్జిబిషన్ జరగడం చాలా సంతోషదాయకం అన్నారు. చిన్న చిన్న పిల్లలు చాలా చక్కగా అన్ని ప్రయోగాలను వివరించారని, విద్యార్థులను ఇంతటి ప్రయోజకులుగా తీర్చిదిద్దన పాఠశాల ఉపాధ్యాయుల టీం స్పిరిట్ ని / సమిష్టి ప్రతిభని అభినందించారు. ఇతర పాఠశాలల ఉపాధ్యాయులు కూడా ఇలా విద్యార్థులను ప్రోత్సహించేలాగా పలు కార్యక్రమాలు నిర్వహించాలని, ఇటువంటి పాఠశాలను ఆదర్శంగా తీసుకోవాలని చెప్తూ పాఠశాలలో అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థుల కోసం ఎప్పుడూ వినూత్నరీతులలో పాఠాన్ని బోధించే ఉపాధ్యాయురాలు ఎన్. ఉమామహేశ్వరి ని దుశ్శాలువ తో సన్మానించారు. అనంతరం

మండల విద్యాశాఖ అధికారిణి ఎం.వి. నాగరత్నం మాట్లాడుతూ ఈ పాఠశాలలోని ఉపాధ్యాయులు నలుగురూ కూడా చాలా చక్కగా పనిచేస్తారని,మండలంలో ఈ పాఠశాల అన్ని విషయాల్లోనూ ముందుంటుందని, విద్యార్థుల కోసం చాలా టి.ఎల్.ఎం ని తయారు చేసి పెట్టుకున్నారని కొనియాడారు.ఐటిసి సంస్థ నుండీ ఎమ్. ఎస్. కే. సురేష్ పాల్గొని విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు.ఈ కార్యక్రమంలో సొలస ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ.వి. శ్రీనివాసరావు, ఎడ్లపాడు జడ్పిహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు విజయభారతి, బోయపాలెం డైట్ నుంచి యోగేశ్వర్ ఇంకా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవి హేమలత, జి సతీష్ కుమార్, ఎన్ ఉమామహేశ్వరి, షేక్ షహనాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థి విజయానికి కృషి చేశాం -కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ..




**అక్షరవిజేత,భీమవరం:**

తెలుగుదేశంపార్టీలో క్రమశిక్ష కలిగిన నాయకుడు పెరబ త్తుల రాజశేఖరంను ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిగా ప్రకటించిననాటి నుండి ఎన్డీఏ కూటమిపక్షాల నాయకులు వారి గెలుపుకోసం విశేషకృషి చేశారని కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ తెలిపారు.పశ్చిమగోదావరి జిల్లా టిడిపి కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పెరాభత్తుల రాజశేఖరం సామాన్య కార్యకర్తగా టిడిపిపార్టీకి అంకితభావంతో పనిచేస్తూ నేడు జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కుటమి అభ్యర్థిగా పోట చేసి అత్యధిక మెజార్టీతో గెలవనున్నారని తెలిపారు.పట్టభద్రులు ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాభత్తుల రాజశేఖరం మాట్లాడుతూ కుటమి అభ్యర్థిగా ఎన్డీఏ ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పార్లమెంట్ సభ్యురాలు పురందేశ్వరి మద్దతుతో ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీచేసిన నాకు అత్యంత ఆదరణతో ఈరోజు జరిగిన ఎన్నికలలో పూర్తి సహకారం అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షుడు ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి అభ్యర్థి పేరాభత్తుల రాజశేఖరం విజయానికి కృషి చేసిన ఎన్డీఏ కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ అభ్యర్థి పెరభత్తుల రాజశేఖరంకి ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈసమావేశంలో జిల్లా బిజెపి అధ్యక్షురాలు శ్రీదేవి ఉండి నియోజవర్గ పరిశీలకుడు నాగేంద్ర తదితర నాయకులు పాల్గొన్నారు.



# వేద స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమం






అక్షర విజేత చిలకలూరిపేట

స్థానిక చిలకలూరిపేట వేద స్కూల్లో జాతీయ సైన్సు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ నమూనాలు వివిధ రకములైన ప్రాజెక్టులు విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీ గిరి పెర్సీ స్వరూప విద్యార్థులను ఉద్దేశించి విజ్ఞాన శాస్త్రంలో నోబెల్ బహుమతిని పొందిన సర్ సివి రామన్ ఎంతోమంది శాస్త్రవేత్తలకు ప్రేరణగా నిలిచారు .సి. వి. రామన్ కనిపెట్టిన రామన్ ఎఫెక్ట్ కు గుర్తింపుగా లభించినటువంటి రోజు ఫిబ్రవరి 28 కాబట్టి ఆ రోజున మనము జాతీయ సైన్సు దినోత్సవముగా నిర్వహించుకోవటం అనవాయితీగా మారింది .అలాగే పాఠశాల అకడమిక్ డైరెక్టర్ సత్య దీప్తి జాతీయ సైన్సు దినోత్సవ సందర్భంగా విద్యార్థినీవిద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సైన్సు అనేది మన దైనందిన జీవితంలో కీలక పాత్ర పోషిస్తుంది .సైన్స్ లేని జీవితం మనం ఊహించలేము. సర్ సివి రామన్ చేసిన అపారమైన సేవలకు గుర్తింపుగా ఫిబ్రవరి 28న జాతీయ సైన్సు దినోత్సవం గా జరుపుకుంటాం . సైన్స్ దినోత్సవం ప్రధాన ఉద్దేశం ఏమిటంటే జీవితంలో సైన్స్ ప్రాముఖ్యత మరియు సాంకేతిక విద్య ,నైపుణ్యాల అభివృద్ధి, అంతేకాక భవిష్యత్తులో సైన్స్ పరంగా మనం సాధించిన ప్రగతిని విద్యార్థులలో సృజనాత్మకత శక్తిని ,అకుంఠిత దీక్షను పట్టుదలను ఆత్మవిశ్వాసాన్ని ప్రోత్సహించడమే అవుతుందన్నారు. అలాగే పాఠశాల ప్రిన్సిపాల్ సునీత సర్ సివి రామన్ గురించి వారి జీవిత విశేషాలను వివరిస్తూ సర్ సివి రామన్ తమిళనాడులోని తిరుచిరాపల్లి లో చంద్రశేఖర్ పార్వతి అమ్మాల్ దంపతులకు 1888 నవంబరు 7న జన్మించారు.భౌతిక శాస్త్రంలో గోల్డ్ మెడల్ సాధించారు. బ్రిటీష్ ప్రభుత్వము 1929లో నైట్ హుడ్ బిరుదు తో గౌరవించింది .రాయల్ స్వీడుష్ అకాడమీ భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని ప్రధానం చేశారు. 1954 వ సంవత్సరంలో భారత దేశ అత్యున్నత పరిష్కారమైన భారతరత్నతో గౌరవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి , భౌతిక శాస్త్ర అధ్యాపకులు కోఆర్డినేటర్ రోహిణి ఉపాధ్యాయ బృందం ఉపాధ్యాయేతర బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటేలా అంతర్జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలు




అక్షరవిజేత , చింతలపూడి :

చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిజిక్స్ , కెమిస్ట్రీ శాఖల ఆధ్వర్యంలో అంతర్జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎన్ జె కె నరేంద్ర కుమార్ గారి తొలి పలుకులతో ప్రారంభించి భవిష్యత్తును రూపొందించడంలో శాస్త్రీయ పరిశోధన, ఆవిష్కరణలు మరియు విద్య యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ సైన్స్ యొక్క ఔన్నత్యాన్ని కొనియాడారు. రసాయన శాస్త్ర అధ్యాపకులు ఏ వెంకటేశ్వరరావు గారు మాట్లాడుతూ సమస్త మానవాళి సైన్స్ పై ఏ విధంగా ఆధారపడిందో గుర్తు చేశారు. సైన్స్ ఒక గొప్ప శక్తి అని, సైన్స్ ద్వారా ఏదైనా సాధ్యమని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్ర అధ్యాపకురాలు జిజే మౌనిక సెకండ్ బిఎస్సి విద్యార్థులు ఎస్ స్వరూప్, జి దినేష్, జె మధుమిత లతో భారతదేశంలో మొట్టమొదటి నోబెల్ ప్రైజ్ గ్రహీత అయిన సర్ సివి రామన్ చేసిన రామన్ ఎఫెక్ట్ ప్రయోగాన్ని ప్రయోగాత్మకంగా విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సైన్స్ విభాగ అధ్యాపకులు అందరూ సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన కీర్తిని కొనియాడారు. ఈ కార్యక్రమం అద్భుతమైన విజయాన్ని సాధించిందని, సైన్స్ విద్య మరియు పరిశోధన యొక్క ప్రాముఖ్యతను బలోపేతం చేస్తుందని మరియు స్థిరమైన సాంకేతికంగా అభివృద్ధి చెందిన భవిష్యత్తును రూపొందించడంలో పరిశోధన కోసం చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్ విభాగ అధ్యాపకులు అందరూ అన్ని స్థాయిల్లో శాస్త్రీయ అవగాహన విద్యార్థుల్లో పెంపొందించడానికి సిద్ధంగా ఉన్నామంటూ కార్యక్రమాన్ని ముగించారు.

## రాష్ట్ర పండుగగా నూకాలమ్మ జాతర

అక్షర విజేత అనకాపల్లి::



ఉత్తరాంధ్ర లో పేరెన్నికగన్న దేవాలయం అనకాపల్లి నూకాలమ్మ దేవాలయం,ప్రతీ సంవత్సరం ఉగాది ముందురోజు అమావాస్య ను కొత్త అమావాస్య అంటారు,ఈ అమావాస్య ప్రత్యేకత ఏంటంటే అనకాపల్లి నూకాలమ్మ జాతరను అత్యంత వైభవంగా జరుపుకోవటమె,ఈ పండగ నెలరోజుల పాటు కనులకింపు గా జరుగుతుంది,ఈ ముప్పై రోజుల లొ ఏదొ ఒకరోజు మహిమాన్వితమైన అమ్మవారు నూకాలమ్మను భక్తులు రాష్ట్ర నలుమూలల నుండి వచ్చి దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు,""అనకాపల్లి నూకాలమ్మ రమ్మన్నదికుండా కర్ర పట్టుకొని పొమ్మన్నది"" అని భక్తులు అమ్మను పొగుడుతూ గొప్పగా పాడుకుంటారు,జాతరకు వచ్చే ప్రతీ భక్తుడు మట్టి కుండను ఒక చేతి కర్ర ను కొనుక్కుని ఇంటికి తెచ్చుకోవటం అనాదిగా వస్తున్న ఆనవాయితీ,అలాంటి ప్రత్యేక మైన పండుగను రాష్ట్ర పండుగగా ప్రభుత్వం ప్రకటించడంతొ ఈ ప్రాంత ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు, దీనికి విశేషం గా క్రృషి చేసిన అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కు అనకాపల్లి ప్రజలు,అమ్మవారి భక్తులు ప్రత్యేక క్రృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## నియోజకవర్గంలో ఓటు హక్కు వినియోగించుకున్న పట్టభద్రులు



అక్షర విజేత కోటనందూరు.



కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు తుని నియోజకవర్గంలో ప్రశాంతంగా జరిగినవి. నియోజకవర్గంలో 9 బూత్ లలో మొత్తం ఓట్లు 6540 ఓట్లలో 4576 ఓట్లు పోలైనవి.కోటనందూరు మండలం లో రెండు పోలింగు బూత్ లలో 1173 ఓట్లు ఉండగా 910 ఓట్లు పోలైనట్లు తహసిల్దార్ టి సుభాష్ తెలియజేశారు.తుని మండలం లో 5 పోలింగు బూత్ లలో 3480 ఓట్లు ఉండగా 2482 ఓట్లు పోలైనట్లు తహసిల్దార్ జి ఎస్ పి ప్రసాద్ తెలిపారు.తొండంగి మండలం లో రెండు పోలింగు బూత్ లలో 1861 ఓట్లు ఉండగా 1184 ఓట్లు పోలైనట్లు తహసిల్దార్ తెలియజేశారు.తుని నియోజకవర్గంలో పట్టభద్రులు ఉత్సాహం గా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు ఓటు హక్కు వినియోగించుకున్నారు.నియోజకవర్గంలో జరిగిన ఎమ్మెల్సీ ఓటింగ్ సరళిని ఎమ్మెల్యే యనమల దివ్య పరిశీలించారు.



## ఏఎంజీ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



అక్షర విజేత చిలకలూరిపేట

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏఎంజీ సంస్థ డైరెక్టర్ అరుణ్ కుమార్ కంటి మహంతి పర్యవేక్షణలో ఏ ఎం జి పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థుల చేత సైన్స్ కు సంబంధించి వివిధ రకాల ప్రయోగాలు, ప్రాజెక్టులు, నమూనాల ఆకృతులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రబ్బి పుతిరాన్ ఉంది ( %ూవీ+% విద్యాసంస్థల ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ )చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ ప్రదర్శనలను డి ఐటిఐకాలేజీ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు, ఏఎంజి డిగ్రీ కాలేజీ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు, నర్సింగ్ స్కూల్ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు అలాగే ఈ కార్యక్రమంలో ఏఎంజిపాఠశాల ప్రధానోపాధ్యాయలు కె కృపాదానం గారు మరియు సైన్సు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.64 రకాల సైన్స్ ప్రదర్శనలలో మంచి ప్రతిభ కనబరిచినటువంటి విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.

## గ్రామీణ విద్యార్థులకు

**సివిల్ మరియు ఐఐటి నీట్ లపై పూర్తి స్థాయిలో అవగాహన.......**

**శ్రీ అభిద ఐఐటి అకాడమీ మరియు ఏవీఎం కోచింగ్ సెంటర్లు.**

అక్షర విజేత కోటనందూరు.



కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందూరు మండల పరిసర ప్రాంతంలో ఉన్న గ్రామీణ ప్రాంత పేద, మధ్యతరగతి విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు, విద్యావంతులకు ప్రజాప్రతినిధులకు జాతీయ స్థాయిలో నిర్వహించే ఐఐటి మరియు నీట్ పోటీ పరీక్షల గురించి పూర్తిస్థాయి అవగాహన కల్పించడానికి హైదరాబాద్ శ్రీ అభిద ఐఐటి అకాడమీ మరియు కోటనందూరు లో ఉన్న ఏవీఎం కోచింగ్ సెంటర్ సంయుక్తంగా ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో హైదరాబాద్ శ్రీ అభిద ఐఐటి అకాడమీ చైర్మన్ అలమండ శ్రీనివాసరావు, ఆవిడ డీన్ రామకృష్ణ , శ్రీ అభిద కెమిస్ట్రీ సీనియర్ అధ్యాపకులు వర్మ మొదలగు బృందంతో ఐఐటి వల్ల ఉపయోగాలు, ఐఐటీలో ఉండే రకాలు, నీట్ పరీక్ష కౌన్సిలింగ్ విధానం, కటాఫ్ మార్కులు మొదలగు విషయాలను శ్రీ అభిద అధ్యాపక బృందం మన గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.ఏవీఎం కోచింగ్ సెంటర్ డైరెక్టర్ శ్రీ అల్లు విష్ణుమూర్తి మాట్లాడుతూ పిల్లలు స్కూల్ స్థాయి నుండి జాతీయ స్థాయిలో ఉండే పరీక్షలకు ఏ విధంగా ప్రిపేర్ అవ్వాలి, ఏ విధమైన పుస్తకాలు చదవాలి, తల్లిదండ్రులు పిల్లల పట్ల ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఐఐటీ %డ% నీట్ పరీక్షలలో విజయం సాధించాలి అంటే పక్కా ప్రణాళిక తో చదవాలని తెలియజేశారు. భవిష్యత్తులో కోటనందూరు, నాతవరం, రౌతులపూడి మొదలగు మండలాల్లో ఉన్న మన గ్రామీణ విద్యార్థుల కోసం సివిల్స్ మరియు ఐఐటీ నీట్ పై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి మన పిల్లలను కూడా జాతీయస్థాయిలో ఉత్తమమైన ర్యాంకులు సాధింపజేసి మంచి స్థానంలో స్థిరపడాలనే ఉద్దేశంతో మంచి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయబోతున్నాం అని తెలియజేశారు.ఇలాంటి అవగాహన సదస్సులకు తల్లిదండ్రులు కచ్చితంగా హాజరై అర్థం చేసుకుని మీ పిల్లల భవిష్యత్తుకు చక్కటి ప్రణాళిక వేస్తారని మేము ఆశిస్తున్నాం అని తెలియజేశారు. భవిష్యత్తులో హైదరాబాద్ శ్రీ అబిదా ఐఐటి అకాడమీ, ఏవీఎం కోచింగ్ సెంటర్ మంచి అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఈ అవకాశాలను ప్రజలందరూ చక్కగా ఉపయోగించుకోవాలనీ తెలియజేశారు.



## బి సి .బాలుర వసతిగృహంలో కనీస సౌకర్యాలు కల్పించాలి ఏఐవైఎఫ్ డిమాండ్

**తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేసిన. ఏ ఐ వై ఎఫ్ ఏం రాజు. కే చిన**



అక్షర విజేత మంత్రాలయం

మంత్రాలయం బీసీ హాస్టల్ లో మరుగుదొడ్లు ,త్రాగునీరు వంటి కనీస సౌకర్యాలు సక్రమంగా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కర్నూలు జిల్లా మారుమూల ప్రాంతాల నుండి తల్లిదండ్రులను, వారి ప్రాంతాలను వదిలి విద్యార్థు లు విద్యను అభ్యసించడానికి ఇక్కడికి వస్తారు. కావున విద్యార్థుల స్థితిగతులను దృష్టిలో ఉంచుకుని తక్షణమే సౌకర్యా చర్యలు చేపట్టా లని లేనిచో పెద్ద ఎత్తు న ఆందోళనలు నిర్వహిస్తామని ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు కే. చిన్న, మండల కార్యదర్శి ఎం.రాజు పట్టణ నాయకులు డి. వెంకటేష్ , ఎం .మనోజ్, ఎం .మురళి, డి .మోహన్ ఆధ్వర్యంలో మండలం తాసిల్దార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగినది.

## రెడ్ జోన్ లో మినహా జిల్లా అంతటా గుడ్లు, చికెన్ నిరభ్యంతరంగా తినవచ్చు

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

అక్షరవిజేత,భీమవరం:



పశ్చిమగోదావరి గోదావరి జిల్లా వేల్పూరు గ్రామములోని కృష్ణా నందం కోళ్ల ఫారం నుండి ఒక కిలోమీటర్ పరిధిలో, పెదతాడేపల్లి గ్రామములోని రామలక్ష్మి కోళ్ల ఫారం నుండి ఒక కిలోమీటర్ పరిధిలో మినహా జిల్లాలోని అన్ని గ్రామాలలో గుడ్లు మరియు చికెన్ అమ్మట, కొనుటకు ఏ విధమైన ఆంక్షలు లేవని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.ప్రజలు ఏ విధమైన అపోహలు లేకుండా ఉడికించిన గుడ్లు, ఉడకబెట్టిన కోడి మాంసము తీసుకోవచ్చని తెలిపారు. చికెన్ మరియు గుడ్లు షాపులు, రెస్టారెంట్ యజమానులు వ్యాపారాలు కొనసాగించ వచ్చునని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

## చిన్నారులకు ఫిజియోథెరపీ కార్యక్రమం

అక్షర విజేత కోటనందూరు.



కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందూరు నాన్ భవిత కేంద్రంలో చిన్నారులకు పియుతెరపి కార్యక్రమం శుక్రవారం జరిగినది. ఫిజియోథెరపీ డాక్టర్ సోమేశ్వరరావు చిన్నారులకు అవసరమగు పలు రకాల వ్యాయామాలు చిన్నారులచేత చేయించారు. కేంద్రంలో నేర్చుకున్న విద్యను ఇంటి వద్ద చేయటం వలన అంగవైకల్యం తగ్గించవచ్చన్నారు. ఇంటి వద్ద చేయు వ్యాయామాలు, పౌష్టికాహారాలు పై చిన్నారుల తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. మండలంలో మిగిలి వారు ఫిజియోథెరపీని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కేంద్రాన్ని ఎంఈఓ 2 వెంకట రామ శేఖర్ విజిట్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి శేఖర్, ఐ ఈ ఆర్ పి లు నాగ గోవిందు, నారాయణరావు, ఆయా, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.